# బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు Network of Asia and Pacific Producers విధానం, ప్రక్రియ

**డిసెంబర్ 2017**

**అమలు చేయాల్సిన వారు:** Network of Asia and Pacific Producers (NAPP), Fairtrade /NAPP Organisation of Workers and Producers, NAPP సిబ్బంది, NAPPతో పనిచేస్తున్న వాలంటీర్లు, NAPP బోర్డు డైరెక్టర్లు, వివిధ కమిటీలు, సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇతర వ్యక్తులు, అలాగే NAPP కోసం పనిచేస్తున్నా లేదా అధికారికంగా ప్రయాణం చేస్తున్నప్పుడు బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులను కలిసేవారు.

**వ్యూహం** :బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణను ప్రోత్సాహించే వ్యవస్థను, బాలకార్మికులు, వెట్టి చాకిరీ సహా సంబంధిత దూషణలు, అణిచివేతను రూపుమాపు దిశగా చర్యలు రూపొందించడం NAPP విధానం.

**A. ఉద్దేశం:**

ప్రపంచంలో వ్యక్తుల హక్కులు సహ బాలల హక్కులను ప్రోత్సహించి పదిలపరచాలని ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సమావేశం, మానవహక్కుల సార్వజనీన ప్రకటన స్పష్టం చేస్తున్నాయి.

NAPP (Network of Asia and Pacific Producers)గా మేము ఈ హక్కులకు మద్దతు ఇవ్వడమే కాదు బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల హక్కులుగుర్తించి వారి సంరక్షణ, అభివృద్ధి, శ్రేయస్సు కోసం పాటుపడతాం. బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనులను బెదిరింపులు హాని నుంచి సంరక్షించేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

NAPP సిబ్బంది, స్మాల్ ప్రొడ్యూసర్స్ అండ్ వర్కర్స్ సంస్థలు, మా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, కమిషన్లు, NAPP తాత్కాలిక కాంట్రాక్టు కుదుర్చుకున్న వ్యక్తులందరూ మాతో ఏర్పడిన అనుబంధం కారణంగా బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల ప్రయోజనాలు కాపాడేందుకు కృషి చేస్తారని NAPP ఆశిస్తుంది.

బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల హక్కులను కాపాడటం పరమార్థంగా ఈ విధానం భావిస్తుంది. అంతే కాదు ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సమావేశం, మానవహక్కుల సార్వజనీన ప్రకటనకు ముఖ్యంగా బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించిన అధికరణాలు లోబడి మా చర్యలు ఉంటాయని హామీ ఇస్తున్నాం.

బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల హక్కులు కాపాడతామని హామీ ఇవ్వడమే కాదు వారిపై జరిగే అణిచివేత, హానీ, దూషణలకు వ్యతిరేకంగా తగిన చర్యలు తీసుకునేలా NAPP చురుగ్గా సాయపడుతుంది

**B. నిర్వచనాలు: బాలలు:** *18 సంవత్సరాలకు తక్కువ ఉన్న ఏ వ్యక్తి అయినా*

***బాలకార్మికులు:***

బాలకార్మికులకు సంబంధించి సార్వజనీన నిర్వచనం ఏది లేదు. కాని, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) సమావేశాలు, బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి సమావేశం (CRC) వంటివి బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి ప్రాథమికంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వచనాన్ని అందిస్తున్నాయి.

ILO ప్రకారం బాలకార్మిక వ్యవస్థ అంటే:

- బాలలకు మానసికంగా, శారీరకంగా, సామాజికంగా లేదా నైతికంగా ప్రమాదకరమైనది, దోపిడికి

గురిచేసేది, హానికరమైనది;ఇంకా

- బాలల విద్యాభ్యాసానికి అటంకం కలిగించేది:
    - వారిని పాఠశాలకు వెళ్లే అవకాశాన్ని కోల్పోయేలా చేసేది;
    - ముందస్తుగానే వారిని పాఠశాల వదిలేలా చేసేది;లేదా
    - పాఠశాలకు హాజరుతో పాటు వారికి తీవ్రమైన పనిభారాన్ని కలిపి ఉంచేది.

పనులను ప్రమాదకరంగా ఎందుకు పేర్కొంటున్నారంటే ఆ పని స్వభావం లేదా ఆ పని చేయాల్సిన పరిస్థితులు పనిచేసే కనీస వయస్సు రాని బాలలు లేదా కౌమారప్రాయుల శారీరక, మానసిక, నైతిక ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉండటం.

ప్రశ్నించడానికి వీల్లేని బాలకార్మిక వ్యవస్థ అనేది బానిసత్వం, మనుషుల తరలింపు, రుణబంధి లేదా యుద్ధ ఘర్షణల్లోకి బలవతంగా బాలలను నియమించుకోవడం, వాణిజ్యపరంగా లైంగిక దోపిడి, పోర్నోగ్రఫీ లేదా అక్రమ కార్యకలాపాలను వెట్టిచాకిరీ విధానాలుగా అంతర్జాతీయంగా నిర్వచించబడింది.

***బాలల సంరక్షణ:***

NAPPలో బాలల సంరక్షణ అంటే బాలలను తీవ్రమైన శ్రమ, హింస, అణిచివేత, దూషణ, నిర్లక్ష్యం నుంచి సంరక్షించడంతో పాటు అదే సమయంలో వారి ఆరోగ్యం, ఎదుగుదలకు చేయూత అందించడం

***బాలల ఆరోగ్యం, ఎదుగుదల:***

పిల్లలు ఎదిగి భావి పౌరులుగా మారేందుకు తగిన జ్ఞానాన్ని, సామర్థ్యాన్ని అందిపుచ్చుకుంటారు.ఆరోగ్యకరమైన సానుకూలమైన వాతావరణంలో దీన్ని వారు పొందగలుగుతారు.నైపుణ్యం, జ్ఞానం అన్నది చదువు/వృత్తివిద్యతో పాటు జీవితం, జీవితానుభవాలు సహా ఆటల ద్వారా పొందగలుగుతారు.

***వెట్టిచాకిరి:***వెట్టి చాకిరి అనేది ఓ వ్యక్తిని బెదిరించి లేదా జరిమానా విధించి రాబట్టుకునే పని లేదా సేవా లేదా అట్టి పనిని చేసేందుకు ఆ వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం. అంతే కాదు బానిసత్వం, అపహరణ, ప్రభుత్వ, జైలు పనులదుర్వినియోగం, బలవంతపు నియామకం, రుణబంధి, బలవంతపు శ్రమ దోపిడి కింద ఇంటి పనులు, పని లేదా లైంగిక పనుల కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మనుషుల తరలింపు, వీటితో వాటు బానిసత్వం లేదా బానిసత్వాన్ని పోలి ఉండే విధానాలు కూడా దీని పరిధిలోకి వస్తాయి. బాలకార్మికుల బేషరతు తీవ్ర రూపాలు కూడా వెట్టిచాకిరి కిందకు వస్తాయని ILO నిర్వచనాలు చెప్తున్నాయి (ILO 182లో నిర్దేశించినవి)

***అణిచివేతకు గురయ్యే వయోజనులు:***

తీవ్రహాని లేదా ప్రాథమికంగా వెట్టిచాకిరీ నుంచి పుట్టే తీవ్రమైన అణిచివేతను నుంచి తనను తాను రక్షించుకోలేని 18 ఏళ్లు దాటిన ఏ వ్యక్తి అయినా.

**C: విధాన పరిధి:**

ఈ విధానం NAPP సిబ్బంది, NAPP బోర్డు డైరెక్టర్లు, దానికి కమిటీలకు వర్తిస్తుంది. సంస్థ తరపున ప్రాతినిధ్యం వహించే వారు, మరియు/లేదా కాంట్రాక్టుతో ఉన్నవారు, ముఖ్యంగా పనిచేసేటప్పుడు లేదా అధికారికంగా NAPP తరపున ప్రయాణం చేసేటప్పుడు పిల్లలతో పరిచయం గలవారందరికీ వారి బాధ్యతలు, ప్రక్రియలను ఇది వివరిస్తుంది.

అంతే కాదు National Networks and Organizations of Small Producers and worokersను ఈ విధానాన్ని తమ సొంత స్వరూపాల్లో ప్రోత్సహించాలని మరియు లేదా NAPP సాధారణ విధానానికి అనుగుణంగా వారి సొంత విధానాలు, ప్రక్రియలు రూపొందించుకోవాలని NAPP ఆహ్వానిస్తుంది.

FAIRTRADE
NETWORK OF ASIA & PACIFIC PRODUCERS

**D.డిక్లరేషన్:**

**బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనులకు శ్రేయస్సు కోసం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు NAPP కట్టుబడి ఉంది, అవసరమైనప్పుడు దీర్ఘకాలిక రక్షణకు అవసరమైన చేయూత కూడా అందిస్తుంది.** ఈ ఖండంలో (Asia and Pacific) Fairtrade ప్రొడక్షన్ పరిధిలో అది దూషణ కావచ్చు లేదా అణిచివేత కావచ్చు, బాలకార్మిక వ్యవస్థ కావచ్చు లేదా వెట్టిచాకిరి కావచ్చు.

ఈ చర్యల ద్వారా బాలలు, కౌమరప్రాయులు, అణిచివేతకు గురయ్యే వయోజనులకు ఎటువంటి హాని కలుగుకుండా NAPP చురుగ్గా సంరక్షిస్తూ బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల హక్కుల పరిరక్షణ అమలును పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తుంది. బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల భద్రత కోసం విధానాలను ప్రోత్సహించేందుకు మా బాధ్యతను మేము తీవ్రంగా తీసుకుంటాం. వారిని దూషణ, అణిచివేత సహా అన్ని రకాల కష్టాల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటాం.అంతే కాదు దూషణ లేదా అణిచివేతకు గురయ్యే బాలలు లేదా వయోజనులు ఫిర్యాదు చేస్తే వారిని రక్షించేందుకు మేము చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం.
ఈ విధానాలు ప్రాథమికంగా వీటిపై కేంద్రీకృతమై ఉంటాయి:

- NAPP సిబ్బంది, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, నేషనల్ నెట్‌వర్క్స్, Organisation of Producers and Workers, Fairtrade ప్రొడక్షన్ పరిధిలోని సామాజికవర్గాలకు (వీలైనప్పుడు), వాలంటర్లు, సంస్థకు ప్రాతినిధ్యం వహించే ప్రతీ వ్యక్తికి శిక్షణ ఇవ్వడం. బాలకార్మికులు అనే పదానికి నిర్వచనం, బాలకార్మికులకు సంబంధించి తీవ్రరూపాలు, వెట్టిచాకిరి, ఫెయిర్‌ట్రేడ్ ప్రమాణాలకు లోబడి అనుసరించడం వంటివాటిపై ఈ శిక్షణ దృష్టి సారిస్తుంది.
- బాలల అభివృద్ధి, వయోజనుల శ్రేయస్సు, తరాల మార్పుపై దృష్టి కేంద్రీకరించిన ప్రాజెక్టుల అమలులో సభ్య సంస్థలకు సాయమందించడం.
- బాలలు, వెట్టిచాకిరి సహా లింగ ఆధారిత హింస ఆరోపణలు లేదా ఘటనలను గుర్తించడం, వాటిపై స్పందించే తీరుపై ప్రొడ్యూసర్ సంస్థలకు సాయం అందించడం
- యువతను కలుపుకుపోయే వ్యవస్థల ఏర్పాటుపై ఆసక్తి కలిగిన సభ్య సంస్థలకు సాంకేతిక సాయమందించడం, సమాజ ఆధారిత పర్యవేక్షణ Fairtrade International లేదా ఇతర నిపుణులు రూపొందించిన నివారణ వ్యవస్థ ఏర్పాటుకు సాయమందించడం
- ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సమావేశం, ILO సమావేశాలు 29, 105తో పాటు వెట్టిచాకిరి, వివక్షను వ్యతిరేకిస్తూ వారికి చేయూతనిస్తూ గా 111, 138, ILO 182ను గౌరవిస్తూ బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణలో ప్రత్యేకత కలిగిన సంస్థలతో అనుబంధాల ఏర్పాటుకు మేము సంస్థ కృషి చేస్తాం. స్పష్టమైన కేసును వారి ముందు ఉంచి వారి సలహాలు స్వీకరిస్తాం, అలాంటి వాటిని సంబంధిత అధికారులు లేదా నైపుణ్యం కలిగిన సంస్థలకు తెలియజేసి వెట్టిచాకిరికి గురైన బాలలు లేదా లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటూ ప్రభావితమైన వ్యక్తులకు మరింత హాని కలుగుకుండా చూస్తాం.
- Fairtrade ప్రొడక్షన్ లేదా ప్రాసెసింగ్ పరిధికి లోబడి బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనులపై దూషణలు, అణిచివేతకు సంబంధించి మాకు తెలిసిన సమాచారాన్ని అత్యంత రహస్యంగా ఉంచుతూ అట్టి సమాచారాన్ని జాతీయ సంరక్షణ సంస్థలు, అధికారులకు తెలియజేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. మా నిర్ణయాలు, చర్యలు అన్ని కూడా "బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనులకు ప్రయోజనం" కల్పించేలా వారి నిజాయితీని సంరక్షించేలా ఉంటాయి.

**E: ప్రక్రియలు:**

ఈ ప్రక్రియల ఉద్దేశం NAPP సిబ్బంది, NAPP బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, కమిషన్లు, సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తులు మరియు లేదా/ సంస్థకు ప్రాతిధ్యం లేదా అనుబంధం కలిగి సంస్థలు:

- మానవహక్కుల కోణంలో బానిసత్వం, బాలల ట్రాఫికింగ్, రుణబంధి లేదా ఇతర రూపాల్లో వెట్టిచాకిరి, యుద్ధ ఘర్షణల్లోకి బలవతంగా బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనులను నియమించుకోవడం, వాణిజ్యపరంగా లైంగిక దోపిడి, పోర్నోగ్రఫీ లేదా అక్రమ కార్యకలాపాలను అర్థం చేసుకోవడం

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించిన అంచనాలను స్పష్టంగా అర్థం చేసుకోవడం, **అనుబంధం A**లో పేర్కొన్న NAPP ప్రవర్తనా నియమావళిని గౌరవించడం

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించి NAPP విధానం, ప్రక్రియలను అర్థం చేసుకోవడం, వాటిని కాపాడుకోవడం, అట్టి దానికి కట్టుబడి ఉంటానని అనుబంధం Bలో పొందుపరిచిన నిర్దిష్ట ఫామ్‌పై సంతకం చేయడం.

- హింస, అణిచివేత, దూషణలకు సంబంధించిన ఆరోపణల కేసులను సురక్షితంగా ఎప్పుడు రిపోర్టు చేయాలో అర్థం చేసుకోవడం, బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు వ్యక్తిగా తీసుకోవాల్సిన చర్యలను పాటించడం.

ఈ అవగాహనతో NAPP సిబ్బంది, బోర్డు డైరెక్టర్లు మరియు కమిషన్లు:

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల దూషణ లేదా అణిచివేతకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం అందుకున్న వెంటనే ఆ విషయాన్ని అనుబంధం Cలో పొందుపరిచిన రీతిలో NAPP వర్తించే ప్రక్రియలకు లోబడి సీఈఓ లేదా ఆమె/అతని ప్రతినిధులకు నివేదించడం. ఆరోపణలు కేసులకు సంబంధించిన సమాచారాన్ని NAPP ఛెయిర్‌కు తెలియజేసి సీఈఓ మరియు/లేదా ఆమె/అతని ప్రతినిధులతో కలిసి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి ప్రభావిత బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులను సంరక్షించడం. బాలలు, అణిచివేతకు గురయ్యే వయోజనుల హక్కులను కాపాడటంలో అనుభవం కలిగిన సంస్థలను గుర్తించి బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజను ప్రయోజనాలు కాపాడేనిర్ణయాలు అమలు చేయాల్సిన బాధ్యత సీఈఓ లేదా ఆమె/అతని ప్రతినిధులపై ఉంటుంది. దీని ద్వారా బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల దీర్ఘకాలిక సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వారి రక్షణకు సంబంధించి ఏదైనా రక్షణ సంస్థ లేదా బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల జాతీయ సంరక్షణకు బాధ్యత వహించే ఏజెంట్‌కు నేరుగా రిపోర్టు చేసే అవసరాన్ని ఇది తెలియజేస్తుంది.

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల దూషణ లేదా అణిచివేతకు సంబంధించి విశ్వసనీయ సమాచారం అందుకున్న వెంటనే NAPP వర్తించే ప్రక్రియలకు అనుగుణంగా స్పందించి బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల ప్రయోజనాలను గౌరవిస్తూ మన చర్యల ద్వారా వారికి మరింత హాని కలుగుకుండా చూసుకుంటూ ఆ కేసును రిపోర్టు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

- NAPP CEO మరియు/లేదా ఆమె/అతని ప్రతినిధులు విజ్ఞప్తి చేసినప్పుడు గోప్యత పాటిస్తూ బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల దూషణ లేదా అణిచివేతకు సంబంధించిన దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలి. CEO మరియు/లేదా ఆమె/అతని ప్రతినిధుల నుంచి స్పష్టమైన విజ్ఞప్తి వస్తే తప్ప ఎవరూ కూడా (ఉద్యోగి, వర్కర్ లేదా NAPP ప్రతినిధి) దర్యాప్తు నిర్వహించడం, అదనపు సమాచారం సేకరించడం వంటివి చేయకూడదు.

- బాలలను గౌరవిస్తూ వారి ఆందోళనలు, వారి హక్కులపై మాట్లాడేలా ప్రోత్సాహక వాతావరణం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి.

- ఫొటోలు లేదా వీడియో తీయడం, లేదా ఇంటర్వ్యూ చేయడానికి ముందు బాలల నుంచి అనుమతి కోరండి(తల్లిదండ్రులు లేదా సంరక్షకులను ఆథరైజేషన్ పై సంతకం చేయమని అడగాలి). వారు వద్దు అని చెప్తే వారి నిర్ణయాన్ని గౌరవించండి. కథనాలు, చిత్రాలు అనేవి బాలల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలి. బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులు లేదా వెట్టిచాకిరిలో ఉన్న బాలలు, లింగ ఆధారిత హింసకు గురయ్యే వారిని ఫొటో తీయకూడదు. ఫొటోలు తీసుకునేందుకు వారు సమ్మతి ఇచ్చినా అది చెల్లబాటుకాదు ఎందుకంటే వారున్నటువంటి అణిచివేత పరిస్థితుల్లో సమ్మతికి ఆస్కారం ఉండదు. వీటన్నింటికి కన్నా అధిక ప్రాధాన్యత వారి సంరక్షణకు ఇవ్వాలి.

- బాలలు లేదా వయోజనుల సంరక్షణకు సంబంధించిన విధాన పాలనను NAPP సిబ్బంది, NAPP బోర్డు ఆఫ్ డైరెక్టర్లు లేదా కమిటీలు లేదా సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏ వ్యక్తి అయినా ఉల్లంఘించినచో అట్టి విషయాన్ని జాగ్రత్తగా నివేదించాలి. అట్టి విషయాన్ని NAPP శిక్షణ పొందిన CEO లేదా ప్రతినిధి దర్యాప్తు జరుపుతారు మరియు లేదా చట్టప్రకారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టైతే వారు దర్యాప్తు చేస్తారు. ఒక వేళ CEO లేదా ప్రతినిధిపైనే ఆరోపణలు లేదా ఫిర్యాదులు వచ్చినట్టైతే సంఘర్షణల నివారణకు అట్టి విషయాన్ని మేనేజ్‌మెంట్‌లో తర్వాతి హోదాలో ఉన్నవారికి మరియు/లేదా NAPP బోర్డుకు నివేదించడం జరుగుతుంది.

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించిన ఈ విధానంలోని ప్రక్రియలను పూర్తిగా తెలుసుకోండి. అలాగే బాల కార్మికులు, వెట్టిచాకిరికి సంబంధించి స్పష్టమైన జ్ఞానాన్ని కలిగి ఉండండి ముఖ్యంగా ఈ ప్రస్తుత విధానంలో సూచించినట్టు బాలలు/వయోజనుల సంరక్షణపరంగా స్పందించాల్సిన తీరుపై అవగాహన కలిగి ఉండాలి.

**F: కమ్యూనికేషన్ ప్రక్రియలు:**

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించిన సమాచారమంతా NAPPకి సంబంధించిన ప్రత్యేక సమాచారం. కాబట్టి అట్టి సమాచారాన్ని అంతర్గతంగా లేదా బహిర్గతంగా ఉపయోగించేందుకు కఠినమైన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. దాని కోసం ఉద్యోగులు మరియు/లేదా NAPP కింద పనిచేస్తున్న వ్యక్తులు సంస్థ న్యాయప్రతినిధి సూచనలకు లోబడి అవసరమైన మేరకు గోప్యతకు సంబంధించి అదనపు ఒప్పందాలపై సంతకం చేయాల్సి ఉంటుంది. ఇది కేసును బట్టి నిర్ణయించడం జరుగుతుంది.

- బాలలు మరియు అణిచివేతకు గురయ్యే వయోజనుల సంరక్షణకు సంబంధించిన సమాచారమంతా స్వభావరీత్యా సున్నితమైనది. కాబట్టి ఈ సమాచారాన్ని అందించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. పిల్లల సంరక్షణకు సంబంధించిన సమాచారాన్ని నిర్దేశిత వ్యక్తులే అందుకునేలా చూడటం సమాచారం అందించేవారు, అందుకునేవారి బాధ్యత. కాబట్టి దీనికి సంబంధించిన సమాచారాన్ని ఈమెయిల్ సబ్జెక్టులోనూ, ఈమెయిల్ మెసేజ్ టెక్స్ట్, అటాచ్ చేసే డాక్యుమెంట్లలో "కాన్ఫిడెన్షియల్" అని పేర్కొనడం తప్పనిసరి.

- బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులకు సరైన ప్రయోజనం లభిస్తుందని లేదా సాధించవచ్చని నమ్మిన పక్షంలో మాత్రమే వారికి సంబంధించిన సమాచారం లేదా వారిని రక్షించే చర్యలకు సంబంధించిన వివరాలు ఏదైనా సంస్థకు లేదా వ్యక్తికి ఆ వివరాలు అందజేయవచ్చు లేని పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ వ్యక్తి సొంతంగా నిర్ణయం తీసుకోకూడదు.

- సంరక్షణకు సంబంధించి విలువైన సమాచారం కలిగిన వ్యక్తి అట్టి సమాచారాన్ని Fairtrade సిస్టమ్‌లోని వారికి లేదా వెలుపలి వారితో పంచుకోవాలని భావించినప్పుడు ముందుగా ఆ విషయాన్ని NAPP CEOతో లేదా ఆమె/అతని ప్రతినిధులతో చర్చించాలి. ఈ విషయం NAPP CEO మరియు ఛైర్మన్‌కు కూడా వర్తిస్తుంది.

- బాలకార్మికులు లేదా వెట్టిచాకిరి సహా లింగ ఆధారిత హింసకు సంబంధించిన ఆరోపణలు లేదా సమాచారాన్ని NAPP CEO లేదా ఆమె/అతని ప్రతినిధులు అందుకున్నప్పుడు అట్టి దానికి సంబంధించి చర్యలు తీసుకోవడం, మరియు ఆ విషయాన్ని 15 పనిదినాల్లోపు ఫిర్యాదు చేసేందుకు అతను/ఆమె కట్టుబడి ఉంటారు.

**ఈ ప్రమాణాలను వీరు ఆమోదించారు:**

NAPP జనరల్ అసెంబ్లీ ఆమోదం కోసం దాన్ని పొందుపరిచే అంకితభావంతో ఉన్న NAPP బోర్డు ఆఫ్ డైరెక్టరు

నెట్‌వర్క్ ఆఫ్ ఆసియా అండ్ పసిఫిక్ ప్రొడ్యూసర్స్– ఛైర్ ఆఫ్ బోర్డ్

శ్రీజ్ఞానశేఖరన్ రాజరత్నం

## అపెండిక్స్ A

**NAPPప్రొటెక్షన్ ఫర్ చిల్డ్రన్ అండ్ వల్నరబుల్ అడల్ట్స్ కోడ్ ఆఫ్ కండక్ట్**

____________________________________________అను నేను [పేరు రాయండి], NAPP సంరక్షణ విధానాన్ని చదివి అర్థం చేసుకున్నానని తెలియజేస్తున్నాను. NAPPతో నా అనుబంధం కొనసాగేంత వరకు వీటికి కట్టుబడి ఉండేందుకు నేను అంగీకరిస్తున్నాను:

> జాతి, రంగు, లింగ, భాష, మతం, రాజకీయం లేదా ఇతర అభిప్రాయం, జాతీయత, సామాజిక మూలం, అంగవైకల్యం, పుట్టుక, ఇతర స్థాయితో సంబంధం లేకుండా బాలలు మరియు/లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులను గౌరవంగా చూస్తాను

> బాలలు లేదా పెద్దలతో అనువుగా భాష లేదా ప్రవర్తనను చూపడం, వేధించడం, దూషించడం, లైంగికంగా బాధించడం, సాంస్కృతికంగా తగినిది లేదా కించపరిచేవి చేయను

> లైంగిక సేవలు లేదా చర్యలకు డబ్బు చెల్లించడం సహా 18 ఏళ్లలోపు బాలలతో ఎటువంటి లైంగిక కార్యకలాపాలకు పాల్పడను

> NAPP, నిర్మాణ సంస్థలు లేదా భాగస్వామ్య సంస్థల్లో పనిచేసే 18 ఏళ్లకు పైబడిన వ్యక్తులపై ఏ విధంగాను లైంగిక వేధింపులకు పాల్పడటం లేదా సత్సంబంధిత దుష్ప్రవర్తన చూపడం చేయను

> బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులతో పనిచేస్తున్నప్పుడు సాధ్యమైనంత వరకు మరో వయోజనులు ఉండేలా చూసుకుంటాను

> వారికి తక్షణ ప్రమాదం పొంచి ఉన్నా లేదా భౌతికంగా వారికి హాని కలుగుతుందని భావిస్తే ఎవరూ తోడు లేకుండా పిల్లలను మా ఇంటికి తీసుకురాను, అలాంటి సందర్భం వస్తే దానికి మా సూపర్‌వైజర్ నుంచి అనుమతి తీసుకోవడంతో పాటు వెంట మరో వయోజనులు ఉండేలా చూస్తాను.

> పర్యవేక్షణ లేని బాలలకు సమీపంలో నిద్రపోను

> కంప్యూటర్, మొబైల్ ఫోన్లు, వీడియో కెమెరాలు, కెమెరాలు లేదా ఏదైనా, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగిస్తాను. బాలలు లేదా అణిచివేతకు గురయ్యే వయోజనులను హింసించడం లేదా వేధించడం లేదా వారి నుంచి ఏదో విధంగా విషయాన్ని బలవంతంగా సేకరించడం వంటివి చేయను

> బాలలను భౌతికంగా శిక్షించను

> వయస్సు లేదా వారి ఎదుగుదలకు భంగకరంగా కలిగించే ఇంటిపనులు లేదా ఇతర పనులు, వారి చదువుకు ఆటంకం కలిగించేది, వినోద కార్యక్రమాలకు భంగం కలిగించేది లేదా వారు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉన్న ప్రదేశాల్లో బాలలను ఉంచను.

> బాలలకు సంబంధించిన కార్మిక చట్టాలు, వెట్టిచాకిరీ, లింగ ఆధారిత హింస సహా అన్ని స్థానిక చట్టాలను అనుసరిస్తాను

> NAPP సంరక్షణ విధానంలో పొందుపరిచిన ప్రక్రియలకు అనుగుణంగా విధానాల ఉల్లంఘన, అణిచివేత, దూషణలకు సంబంధించిన విషయాలు, ఆరోపణలను తక్షణం రిపోర్టు చేస్తా.

> NAPPతో నేను కొనసాగినంత కాలం అణిచివేత, దూషణలకు సంబంధించి అభియోగాలు, శిక్షలు లేదా నేరాలకు సంబంధించిన ఇతర విషయాలను నేను వెంటనే వెల్లడిస్తాను

ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే తక్షణమే తగిన విధానాల్లో నివేదించాలని అట్టి సందర్భాల్లో NAPPతో ఉద్యోగం అన్నది సస్పెన్షన్ లేదా తొలగింపునకు గురికావచ్చని నేను అర్థం చేసుకున్నాను.

సంతకం: తేదీ: **17జనవరి 2020**

**బోర్డు ఛైర్మన్:** శ్రీజ్ఞానశేఖరన్ రాజరత్నం

**చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్:** శ్రీ సంజీత్ సింగ్ ఖురానా

**అపెండిక్స్ B**

**నిబద్ధతకు సంబంధించిన డిక్లరేషన్**

,______________________________________________________,అను నాకు NAPP ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ అండ్

వల్నరెబుల్ అడల్ట్స్ పాలసీపై అవగాహన అందించడం జరిగింది, దానికి నేను నిబద్ధుడినై ఉంటాను.

సంతకం: తేదీ:

పేరు :

హోదా :

**అపెండిక్స్ C ప్రొటెక్షన్ రిపోర్టింగ్ ఫామ్**[2]

*అపెండిక్స్ A –ప్రొటెక్షన్ రిపోర్టింగ్ ఫామ్ 1*[2]

**ప్రాథమిక నివేదిక**

**గోప్యత – ఈ సమాచారాన్ని "తెలుసుకోవాల్సిన అవసరం ఉన్న వారికే" తెలియజేయడం జరుగుతుంది**

**వీలైనంత ఎక్కువ సమాచారం ఇస్తూ ఈ ఫామ్ నింపండి.**

| |
|---|
| **ఏ విషయం చెప్పదలుచుకున్నారు?** |
| ☐దూషణల ఆరోsssపణలు – సాధారణ అనుమానం/దూషణలు జరుగుతున్నట్లు ఆందోళన |
| ☐దూషణ ఘటన –దూషణకు ప్రత్యక్ష సాక్షిగా ఉండటం |
| ☐రక్షణ ఫిర్యాదు – బాలల మరియు/లేదా వయోజనుల నుంచి వెల్లడిచడం |

**ఫిర్యాదు వివరాలు :**ేేేే

సమయం: ______________ తేదీ: ___________ప్రదేశం: _____________________________________________. ________________________________

**ఫిర్యాదుదారు వివరాలు:**

పేరు: ____________________________________________ జాతీయత: _________________________

చిరునామా/ సంప్రదింపు వివరాలు:

_____________________________________________________________________________________

_____________________________________________________________________________________

పుట్టిన తేదీ: __________________ వయస్సు: ____________లింగం: ___________(పురుషుడు/స్త్రీ)

బాధితులతో సంబంధం:

__________________________________________________________________________

వృత్తి: ____________________________ యజమాని: _________________________________

**బాధితులుగా భావిస్తున్న వారి వివరాలు:** *(మీకు తెలిసినంత వరకు నింపండి)*